కథ

# కల కరిగింది

**స్టెనో జయరాజ్ హడావిడిగా యస్.ఇ. సిరా ద్దీన్ చాంబర్సులోకి వచ్చి ''సర్! రత్నమాలగారు ఫోన్ చేసి మీరున్నారా అని వాక చేసారు. మరో పది నిమిషాల్లో ఆవిడగారు మన ఆఫీసుకు వస్తున్నారు'' అని ప్పాడు.**

ఆ కబురు వింటూనే ఏవో ఫైల్సు చూసుకుంటోన్న యస్.ఇ సిరాజుద్దీన్ ఎలర్టయి-

''రత్నమాలగారొస్తున్నారా?'' అంటూ సింహాసనం లాంటి తన కుషన్డు చైర్‌లో సర్దుకు కూర్చొని-

''ఆమెగారు రాగానే లోపలకు పంపు. అలాగే మంచి టీ.. కాదు కూల్‌డ్రింక్సు పంపించు'' అన్నాడు.

''యస్ సర్!'' అంటూ లోపలికి వచ్చినంత హడావిడిగానే స్టెనో రిసెప్షన్‌లోకి వెళ్ళిపోయాడు.

రత్నమాల ఎందుకొస్తోందో అర్థమయింది సిరాజుద్దీన్‌కు.

వారం రోజుల క్రిందట శాంక్షను అయి వచ్చిన నామినేషను టెండర్సులో ఒక్కటి కూడా రత్నమాలకు ఇవ్వలేకపోతున్నందుకు ఆమెకేం చెప్పాలో.. ఆలోచనలో పడిపోయాడు.

వారం రోజుల క్రిందట- అతి జరూరుగా పూర్తి చేయవలసిన పదిహేను, ఇరవయి లక్షల విలువగల రోడ్లు ఫారమేషను పనులు, ఓ డజను టెండర్సు పిలవటం లాంటి లాంఛనాలతో నిమిత్తం లేకుండా యస్.ఇ విచక్షణతో బాగా పనిచేయగలరు అనుకొన్న కాంట్రాక్టర్లకు నామినేషను మీద యిచ్చేందుకు, శాంక్షను అయి వచ్చాయి ప్రభుత్వం నుండి.

చాలాభాగం మట్టి పనులవి. సగానికి సగం లాభాలుంటాయి. అవి శాంక్షను అయి తన ఆఫీసుకు వచ్చిననాడే-

''హలో సిరాజుద్దీన్ సాబ్'' అంటూ ఫోను చేసి ''ఏవో బి-క్లాస్ నామినేషన్ వర్క్సు వచ్చాయట'' అని వాకబు చేసింది రత్నమాల.

అప్పుడే ఎలా తెలుసుకొందో!

''అవును'' అంటూ వివరాలు చెప్పాడు.

''వాటిలో కనీసం అరడజను పనులన్నా నాకివ్వాలి. తెలుసుగా. వచ్చే నెలలో మన మంత్రిగారికి, ఆయనగారు ఈ శాఖలో తమ పదవీకాలాన్ని సంవత్సరం పూర్తిచేసుకుంటున్న సందర్భంగా సన్మానం. ఆ సన్మానం చాలా భారీగా జరగాల్సి వుంది. మరి ఆ భారం, బాధ్యత మనమీదనే వున్నాయి. ఏర్పాట్ల బాధ్యత మీది. ఆర్థికభారం నాదీను'' అంది.

అలాగే అంటూ మాటిచ్చాడు 'ఈ దెబ్బతో తనకు ఛీఫ్ ఇంజనీరు పదవి ఖాయం' అనుకొంటూ.

రత్నమాల ప్రభుత్వపరంగా చాలా పలుకుబడిగల కాంట్రాక్టరు. రోడ్లు భవనాల శాఖ మంత్రిగారి నియోజక వర్గానికి చెందినావిడే కాదు, ఆయన అనుచరవర్గంలో అతి ముఖ్యురాలు కూడా. ఆయన 'ఇలాకా' మనిషని కూడా అంటారు.

ఆకర్షణీయమైన మేని ఛాయ. అంత పొడగరి కాకున్నా, చూసేవారికి ఎందుకో అలా అనిపిస్తుంది. ఆ ఎత్తుకు తగ్గ రూపం. ఆ రూపానికి తగ్గ శరీర సౌష్టవం. సదా చిరునవ్వులు కురిపిస్తూ ఎదుటివారిని ఇట్టే ఆకట్టుకొనే ఆ పర్సనాలిటీ. ఆకట్టుకొనే అనే కంటే, కట్టిపడవేసే పర్సనాలిటీ అనటం న్యాయం!

నామినేషను పనులెవరికి యివ్వాలి అనేది తన విచక్షణకు ల డిన అంశం కావటంతో- అరడజను వర్క్సును నామినేష న్ రత్నమాలకు యిస్తానని మాట యిచ్చాడు ఆనాడు. కానీ ఆ కొకుండా, ఒక అవాంతరం వచ్చిపడింది మూడురోజుల క్రి ట.

ప్రభుత్వం, కార్మిక సహకార సంఘాలను ప్రోత్సహించేం ద ఒక విధాన నిర్ణయం తీసుకొని నామినేషన్‌పై ఇవ్వవల సి వర్క్సు అన్నింటిని కార్మిక సహకార సంఘాలకు కేటా ం స్తూ, ఒక జీవోను విడుదల చేసింది.

ఆ జీవోను ఎలాంటి మినహాయింపులూ లేకుండా లు జరపమని చాలా స్ట్రిక్టు ఉత్తర్వులనిచ్చింది. ఈపాటికే వర్క్సు మాకంటే, మాకంటూ సహకార సంఘాలవారు పైరవీలు మొదలెట్టారు కూడా.

తన ఆఫీసుకొస్తోన్న 'రత్నమాల'కు- ఆ వర్క్సు ఆమెకు లేకపోతున్న విషయం, ఎలా నచ్చచెప్పాలో అర్థం కాలేదు స్.ఇ సిరాజుద్దీన్‌కు.

గతంలో చాలా సందర్భాలలో రూల్సుకు వ్యతిరేకమైన విషయాలలో- రూల్సు ఎందుకయ్యా వుంది- మార్చుకోనికేగా ఎలా చేస్తావో- ఏం చేస్తావో నాకు తెలియదు, నా కావాల్సిందే అని మొండిపట్టు పట్టి, మెడలు వంచి, లు చేయించుకొంది రత్నమాల... ఆ ప్రతిసారి తనకు ఇంజనీరు నుండి చార్జి మెమోలు వచ్చాయి. వాటినుండి ంచుకొనేపాటికి తల ప్రాణం తోకకు వచ్చింది. క్రిందటి 'ఇది ఫైనల్ వార్నింగ్' అంటూ చీవాట్లెట్టాడు చీఫ్ ఇంజ . మళ్ళీ అలాంటి పొరపాటే జరిగితే- తనకు, చీఫ్ ఇంజ ఇచ్చేది ప్రమోషన్ కాదు- అసలు ఈ యస్.ఇ పదవే వచ్చు.

సిరాజుద్దీన్ ఆలోచనల్లో వుండగానే, ఆఫీసు ముందు ు దిగి రత్నమాల అతని రూములోకి వచ్చేసింది.

''రండి'' అంటూ ఆహ్వానించేడు. కుర్చీ చూపించేడు. ల్‌డ్రింక్సు తాగటం అయ్యేక..

''ఆ నామినేషన్ వర్క్సును ఎలాట్ చేసి, ఆర్డర్సు పంపిస్తా ఎదురుచూసాను'' అంది రత్నమాల.

సిరాజుద్దీన్ చాలా అపాలజిటిక్‌గా మొహం పెట్టి ''సారీ త్నమాలగారూ! ఆ వర్క్సును కార్మిక సహకార సంఘాలకే ాయించమంటూ ఉత్తర్వులు వచ్చాయి. మై హాండ్స్ ఆర్ డ్ నౌ'' అన్నాడు.

''అవునట. అలాంటి ఆర్డర్సు వచ్చాయని విన్నాను'' ంది రత్నమాల చాలా శాంతంగా.

సిరాజుద్దీన్ గాలి పీల్చుకొన్నాడు రత్నమాల ప్రశాంతతను సి.

''ఈ జీవో మూడురోజుల క్రిందట కదా వచ్చింది. అపా కే, మీరా వర్క్సు ఎలాట్ చేసి వున్నట్లైతే, ఈ యిబ్బంది వచ్చేది కాదుగా. మరి, ఎందుకు ఆలస్యం చేసేరు'' ప్రశ్నించింది రత్నమాల.

సిరాజుద్దీన్ గతుక్కుమన్నాడు.

తన పై అధికారులు కూడా తననిలా సంజాయిషీ అడగరు!

''వెరీ సారీ! ఏవో పనుల వత్తిడి వలన ఆలస్యం జరిగింది'' చాలా వినయంగా సంజాయిషీ చెప్పాడు.

''నాకు మాట యిచ్చారు. సారీ చెప్పి ప్రయోజనం లేదు. ఏం చేస్తారో ఎలా చేస్తారో నాకు తెలియదు. ఆ అరడజను వర్క్సు నాకు కేటాయించాల్సిందే'' చాలా నిక్కచ్చిగా మాట్లాడింది రత్నమాల.

ఆమె మోముపై కనీ కనిపించని జేవురింపు- కనులలో చిన్న రక్తపు జీర.. అది గమనించిన సిరాజుద్దీన్-

''అదే ఎలానా... అని'' అంటూ నీళ్ళు నమిలాడు.

''మంత్రిగారి సన్మానం ఆగిపోతే ఆ బాధ్యతంతా మీదే అవుతుంది. తర్వాత మీ ఇష్టం'' అంది రత్నమాల.

సిరాజుద్దీన్ కంగారుపడిపోయాడు.

యస్.ఇ ప్రక్కనే నిలబడి వున్న స్టెనో జయరాజ్ కల్పించుకొంటూ-

''ఎక్స్‌క్యూజ్‌మి మేడం! ఒక పనిచేస్తే సరిపోతుందనుకొంటాను'' అన్నాడు రత్నమాలతో. అతనికి రత్నమాల వద్ద ఆపాటి చొరవ వుంది.

ఏమిటి అన్నట్లు చూసింది రత్నమాల. సిరాజుద్దీన్ కూడా ఆసక్తిగా జయరాజ్‌కేసి చూసాడు.

''ఈ కార్మిక సహకార సంఘాలు చాలా వరకు బోగస్ సంఘాలే. వాటి వెనక ఒక వ్యక్తి మాత్రమే వుంటాడు. వాళ్ళ వద్ద పెట్టుబడికి కాపిటలు వుండదు, పనులు చేయించగల సమర్థతా వుండదు. ప్రభుత్వం వారిచ్చే రాయితీలు, సదుపాయాలను వుపయోగించుకొనేందుకు ఏర్పడ్డవే ఈ సంఘాలు. అలాంటి అనామిక సంఘాన్ని ఒకదానిని పట్టుకొని- దాని పేరిట వర్క్సు ఎలాట్ చేయించుకొంటే, అటు ప్రభుత్వం వారి జి.వో లక్ష్యాన్ని అతిక్రమించినట్లు కాదు- ఇటు మీకు పనులు ఇచ్చినట్లు అవుతుంది'' అన్నాడు.

క్షణం కనులు చికిలించి ఆలోచించి-

''అలాంటి సంఘమేదైనా మనకు దొరుకుతుందా?'' ప్రశ్నించింది రత్నమాల.

''కష్టం ఏమీకాదు. పట్టుకోవచ్చు. కాకుంటే ఆ ప్రెసిడెంటు అనబడేవాడికి ఏదో కొంత డబ్బు ముట్టచెప్పాల్సి వుంటుంది'' అన్నాడు జయరాజ్.

''అదిసరే! ఏ ప్రెసిడెంటైనా నీ ఎరికలో ఉన్నాడా'' సూటిగా ప్రశ్నించింది.

క్షణం ఆలోచించిన జయరాజ్ ''ఆ.. వున్నాడు'' అన్నాడు.

''ఎవరు?''

''కుంటి గోవిందు- అనే గోవిందరావు''

''అయితే, నాకభ్యంతరం లేదు. అతగాణ్ణి నా దగ్గరకు చేర్చే బాధ్యత నీది'' అంది రత్నమాల స్టెనో జయరాజ్‌తో.

''అవును. ఆ బాధ్యత నీదే'' అన్నట్లు సిరాజుద్దీనూ చూసాడు తన స్టెనోకేసి.

★★★

తతని అసలు పేరు గోవిందరావు. కాని గో పరావు అంటే ఎవరికి తెలియదు. కుంటిగోవిందు అంటే తెలుస్తుంది. అతనేం కుంటి కాదు. ఎందుకు నడ డో కొంచెం ఒక పక్కకు, ఒరిగినట్లు నడుస్తాడు.

అతనిది ఆ పట్టణానికి దగ్గరలో వున్న ఒ గ్రామం. అక్కడే వున్న అప్పర్ ప్రైమరీ స్కూలు ఏడవ తరగతి వరకు చదివాడు. పరీక్ష పాసవ్వల ు. దానితో అతని చదువు ఆగిపోయింది. తండ్రి ల్చి యిచ్చి పోయిన రెండెకరాల భూమిని సేద్యం చేస్తూ ంటూ ఆ పల్లెలోనే తల్లి కూడా గతించగా వుండిపోయాడు. పెళ్లి చేసుకోవాలనే అనుకొన్నాడు.

కానీ, అతనికి అప్పటికే 'కుంటి గోవిందు' పేరొచ్చింది. పైగా మనిషి కొంచెం పొట్టి. నల్లని నలుపు ముఖాన స్ఫోటకపు మచ్చలు. ఆస్తిపై ఆదాయం అంతంతమాత్రం. పిల్లనిస్తామని ఎవరూ ముందుకు రాలేదు.

అతనికి ఆ వూరన్నా-వ్యవసాయమన్నా విసుగే ది.

అదిగో, ఆ సమయాన తనతోనే చదివి త గే 'ఏడు' తప్పిన మునసబుగారి మేనల్లుడు గోవిం కు కనిపించాడు. పక్కనున్న పట్టణంలో, ఏదో వ్యా ం పెట్టి కొద్ది కాలంలోనే లక్షలు ఆర్జించి పైలా ప సుగా, మోటారు సైకిళ్ళ మీద తిరుగుతున్నాడతడు.

''ఏరా గోవిందు, ఏం చేస్తున్నావు'' అని అతడే పలుకరించాడు.

''ఏం చేస్తాను వ్యవసాయమే'' అన్నాడు గోవిందు.

ఎన్నాళ్ళు మట్టిపిసికితే ఏం లాభం, బస్తీ చేరు. ఏం చేసుకొన్నా హాయిగా బ్రతకొచ్చు అని సంపాయించి బాగుపడాలంటే, మొదటి మెట్టు బస్తీ చేరటం అనే సూత్రాన్ని చెప్పాడు.

గోవిందు రెండెకరాల భూమిని తెగనమ్మి బస్తీ చేరాడు. తీరా అక్కడకు చేరాక కాని తెలియలేదు 'బస్తీ'లో సంపాదనావకాశాలు చెట్లకు కాసినట్లుకాసి లేవని.


ఆస్తినమ్మి తెచ్చుకొన్నది మొత్తం కరిగిపోయింది.

ఇక కూలిగా బ్రతకాల్సి వచ్చిన దశలో-ఆ మునసబుగారి మేనల్లుడే మళ్ళీ కన్పిం.

''పెద్దగా ఎదిగిపోగలవని కాదు కాని-ప బ్రతకవచ్చు-రా'' అంటూ తీసికెళ్ళి ఎవరెవరి పేర్లో బి సభ్యులుగా నమోదు చేయించి, గోవిందు ప్రెసిడెం గా ఒక కార్మిక సహకార సంఘాన్ని రిజిష్టరు చేయించి పె కు.

''పెట్టుబడికి నా దగ్గర డబ్బేది'' అన్నాడు గ ందు.

''అక్కరలేదు. ఈ సంఘమే నీ పెట్టుబడి. సంఘాలకు ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించి పంచాయతీ రాజ్, రోడ్లు భవనాలు, ప్రజా ఆరోగ్య ఇరిగేషన్ శాఖల నుండి కాంట్రాక్టు పనులు, ఎలాంటి జిట్లు లేకుండానే పొందవచ్చు. ఈ సంఘాలకు ధాన్యత వుంటుంది అంటే నీవు కాంట్రాక్టు చేస్తావని కా అసలు కాంట్రాక్టర్లు నీ సంఘపరంగా టెండర్లు వేసికొం రు. నీకు కొంత ముట్టచెపుతారు. లేకుంటే ఈ సంఘం అడ ాకుండా



వుండటానికి నీకు కొంత ముట్టచెపుతారు. అలా ప్రతిసారీ నీకు కొంత ఆదాయం వస్తుంది. బ్రతుకు'' అని చెప్పాడు.

అలా కుంటిగోవిందు పెద్దగాకాకున్నా సరిపడ సంపాదనలో పడ్డాడు. ఆ గోవిందును గురించే రత్నమాలకు స్టెనో జయరాజ్ చెప్పింది.

ఆ మరునాటి ఉదయాన్నే 'ఎ'క్లాసు కంట్రాక్టరు 'రత్నమాల'గారి మారుతీ జెన్, కుంటిగోవిందును వెతుక్కుంటూ ఎక్కడో టౌన్ అవుటు స్కర్ట్స్ లో ఒక చిన్న పూరిపాకలో అద్దె కుంటున్న అతగాడి, ఇంటి ముందుకొచ్చి ఆగింది.

**జి.వై.వి.శర్మ**

రత్నమాల ఎవరో తెలుసు గోవిందుకు.

అంతటి ఆమె తనను రమ్మని కబురెట్టిందనగానే ఉక్కిరి బిక్కిరి అయ్యాడు. తనకు సాక్షాత్తు రత్నమాలగారి నుండి పిలుపా!

''రావయ్యా! గోవిందూ! రత్నమాలగారి దృష్టిలో పడ్డావు, నీ రొట్టె విరిగి నేతిలో పడ్డట్లే'' అన్నాడు జయరాజ్.

గోవిందును మారుతీజెన్ వేగంగా తీసుకొని వెళ్ళి రత్నమాలగారి, భవనం ముందు దించింది.

ఈలోగా విషయమంతా చెప్పి-రత్నమాలగారి సన్నిధిలో నిలదొక్కుకో గలిగావా, నీకు మహారాజ యోగం పట్టినట్లే'' అన్నాడు జయరాజ్.

గోవిందుకు భయం, సంతోషం వేశాయి.

భయం, కాంట్రాక్టుల ప్రపంచంలో మహారాణి లాంటి రత్నమాలతో వ్యవహారం

అని-సంతోషం

ఆ రాణీ దగ్గర, డిప్యూటీ మంత్రి లాంటి పదవి లభించనున్నందుకు.

గోవిందు వినయంగా నమస్కరించి-నిలచుండిపోయాడు రత్నమాల ముందు.

''రా! కూర్చో'' సోఫా చూపించి-

''విషయం అంతా జయరాజ్ చెప్పేడు కదా'' అంది రత్నమాల

''చెప్పారు'' అన్నాడు గోవిందు.

''నేను చాలా నిక్కచ్చి మనిషిని. నా భాగస్తులూ వుండాలనే కోరుకొంటాను. నీ సంఘం పేరిట వర్క్సు కొందాం. పెట్టుబడి నాది పనులు పూర్తి చేయించటం. మెజర్‌మెంట్సు చేయించుకోవటం బిల్లులు వే చటం-అంతా నా పూచీనే. కాకుంటే బిల్లులు నీప వుంటాయి. వాటిని డ్రా చేసి, నాకివ్వటం నీ వంతు''

''అందుకుగాను నీ షరుతులేమిటి?'' ప్రశ్నిం రత్నమాల.

''నేను చాలా నిక్కచ్చి మనిషిని-నా భాగస్తులూ వుండాలనే కోరుకొంటాను'' అన్న రత్నమాల మాట తననో భాగస్తునిగా గుర్తిస్తోంది అనే భావం తోచ గోవిందు ఉప్పొంగిపోయి ఉక్కిరిబిక్కిరి అయి ఏమీ మా లేకపోయాడు-వెంటనే.

''పరవాలేదు చెప్పు'' అంది రత్నమాల.

అలా అంటున్నప్పుడు ఆమె మోముపై చిన్నపాటి వెలిసింది. అది గోవిందుకు తనపై ఆమె కురిపించిన ఉ తలా అన్పించింది.

''మీ ఇష్టం. మీరెట్లా అంటే అట్లాగే..'' అన గోవిందు. అతనూ అంత ఉదారంగానే.

''భేష్'' అంది రత్నమాల మెచ్చుకోలుగా.

''నాకిలాంటి మనుషులంటేనే ఇష్టం. నాతో నీవు ఆడలేదు. నేనూ అంతే. నీతో బేరం ఆడను. నిన్ను సం పడేలా చేస్తాను'' అంది.

గోవిందు సంతోషపడిపోయాడు ఆ 'హామీ'కి.

★★★

గోవిందు, కార్మిక సహకార సంఘానికి అరడజను వ ఎలాట్ అయ్యాయి. మొత్తం వర్క్సు విలువ కోటి ర యిలు. పనులూ మొదలయ్యాయి.

'నీవింకా అక్కడెందుకు-నాకందుబాటులో నా ప వుండాలి' అని గోవిందు నివాసాన్ని ఆ పూరింటి నుండి అవుట్ హౌసుకు మార్చివేయించింది రత్నమాల. రత్న చెంత చేరిన కొద్ది కాలానికే గోవిందు వేషభాషలలోను మార్చివేసింది.

ఆ ముతక పంచల మాసిన చొక్కాల స్థానంలోకి ఓ డ పుందూర ధోవతులు, నెహ్రూ మెడ లాల్చీలు, భుజం పేటంచు ఖద్దరు కండువాలు వచ్చాయి.

రత్నమాల ఆఫీసుకు వెళ్ళినా, ఏ వర్క్సు స్పా వెళ్ళినా, ఆమెతోపాటే ఆమె కారులో, చేతిలో ఒక బ్రీ గోవిందూ కన్పించటం మొదలైంది. ఇతర పట్టణా లకు, రాజధానికి వెళ్ళినపుడు రత్నమాలతోపాటే ఫైవ్‌స్టారు హోటళ్ళలోనే తిండి, నివాసము. పెద్ద పెద్ద ఇంజనీర్లను కలిసినపుడు, తోటి కాంట్రాక్టర్ల తోను రత్నమాల-గోవిందును నా వ్యాపారంలో 'పార్టనరు' అని పరిచయం చేసేది.

గోవిందు హోదా పెరిగిపోయింది. అంతా తన నిప్పుడు గోవిందరావుగారూ అని పిలిచి మన్నన చేస్తున్నారు. ఒక్క రత్నమాలే, తనను గోవిందూ అని పిలుస్తుంది.

అది ఆమె తన పట్ల చూపే దగ్గరితనానికి నిదర్శనం.

తారాజువ్వలా పైకి ఎగసిన తన స్థితి ఒక చిత్రమైన కలగా అన్పించేది గోవిందుకు. ఆ కలలోని దేవతలాగా రత్నమాల కన్పించేది.

సంవత్సరం గడిచేపాటికి ఆ అరడజను పనులే కాదు, మరో విడత, మరో విడత వచ్చిన నామినేషను వర్క్సు చాలా ఆ సంఘం ద్వారా తీసుకొన్నారు. వాళ్ళు కోటి రూపాయిల లాభాలు గడించింది రత్నమాల సంవత్సరం తిరక్కముందే. గోవిందుకు దైనందికంగా కావలసినవన్నీ, తిండి, బట్ట, అప్పుడప్పుడు తనతోపాటే మందు, తిరగటానికి కారు లాంటివి లోటు లేకుండా సమకూర్చుతూనే వుంది రత్నమాల శ్రద్ధగా.

గోవిందూ, అంత శ్రద్ధగానే, ఆ శ్రద్ధకు వినయాన్ని కూడా జతచేసి ప్రతి బిల్లుపైనా పెట్టమన్నచోటల్లా సంతకం పెట్టి రత్నమాలకు, అందిస్తూనే వున్నాడు ప్రతి బిల్లునూ, క్షణం తటపటాయించకుండా.

కానీ ఏనాడూ లాభంలో నీ భాగం ఇది అని రత్నమాల చెప్పనూ లేదు. గోవిందు అడగనూ లేదు.

చాలా మౌనంగానే ఒకటికి రెండుసార్లు మనసులో నా వాటా సంగతి మాట్లాడదేం అనే ప్రశ్న మెదిలింది గోవిందుకు. కానీ మౌనంగానే వుండిపోయాడు.

''నాకు ముట్టవలసిన దానికంటే ఎక్కువే అందిస్తానంటిగా'' అనే రత్నమాల హామీ జ్ఞాపకం రావటంతో.

★★★

రత్నమాల ఇలాకా-రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రిగారిని హైకమాండు కేంద్రానికి పిలుపించుకొంది. ఖాళీ వచ్చిన పార్లమెంటు సీటుకు బై ఎలక్షనులో పోటీ చేయించి, గెలిపించి కేంద్రమంత్రి వర్గంలో రైల్వే మంత్రి పదవిని యిచ్చారు.

తనకు పోటీగా ఎదుగుతున్నాడని, అధిష్టాన వర్గంతో మంతనాలాడి ముఖ్యమంత్రి చేయించిన మార్పిది.

తాను కేంద్రానికి వెళుతూనే అక్కడేం వుంది. మట్టి పనులేగా. ఇక్కడ నా చేతిలో దేశాన్నంతా కొల్లగొట్టుకోవటానికి-పీకేస్తున్న మీటరు గేజి ఇనుము-బోలెడుంది. రా'' అని రత్నమాలకు ఆహ్వానించేడు ఆ రైల్వే చార్జి పుచ్చుకొన్న మంత్రి వర్యుడు.

రత్నమాల మకాం ఢిల్లీకి మారిపోవటం ఖాయమయింది. సామానులు కూడా 'పాక్' అయి ఢిల్లీ వెళ్ళిపోయాయి. తన భవనాన్ని ఎవరో ఇండస్ట్రియలిస్ట్‌కు అమ్మేసింది.

అవుట్‌హౌస్ ఖాళీ చేసిన గోవిందు ఢిల్లీ బయలుదేరుతోన్న రత్నమాలతో

''మీరు ఢిల్లీ వెళుతున్నారు. మరి నా సంగతేమిటి?'' అన్నాడు.

''ఏమంటావు?'' అంది రత్నమాల.

''ఈ సంవత్సరంలో నాకంటూ లాభాల నుండి నాకేమీ యిచ్చారు కాదు-'' నీళ్ళు నమిలినట్లు మాట్లాడాడు గోవిందు.

''నీకు రావలసినదేమైనా వుందనుకొంటున్నావా?'' అంది.

''మీరే అన్నారుగా నాకు ముట్టవలసిన దానికంటే ఎక్కువే అందిస్తానని'' అన్నాడు.

''అవును అన్నాను. అంతేకాదు నిన్ను సంతోషపడేలా చేస్తానన్నాను కూడా. నేను చాలా నిక్కచ్చి మనిషిని అన్నదానిని ఆచరించే మనిషిని. చూడు గోవిందూ! నీవు నా దగ్గరకు రాక ముందు నీ స్థితి ఏమిటి...ఈ సంఘాన్ని అడ్డం పెట్టుకొని ఏవో బ్రతకటానికి చాలీచాలని నాల్గు రాళ్ళను సంపాదించుకొనేవాడివి. ఊరికి చివరన ఒక పూరింటిలో ముతక పంచెలలో-చినిగిన చొక్కాలతో బ్రతుకీడ్చుతూ వుండేవాడివి. అలాంటి నీవు, నా భవనంలోకి వచ్చిపడ్డావు. పుందూరు ఖద్దరు కట్టావు. నాతో సమానంగా కూర్చొని నా కార్లలో తిరిగావు. కడుపునిండా తిన్నావు. కావలసినపుడు బ్లాక్ లేబులు విస్కీ తాగావు. ఫైవ్ స్టారు హోటళ్ళలో, డన్‌లప్ పరులపులపై నిద్రించావు. నిన్ను కుంటిగోవిందు అని హేళనగా పిలిచేవారందరూ-గోవిందరావుగారూ అని పిలిచారు.

ఇవ్వన్నీ నీకు లభ్యమౌతాయని ఏనాడైనా నీవు ఊహించావా!

మరి ఇవన్నీ నావల్లే కదా నీకు అందివచ్చాయి. నీకు ముట్టవలసినదానికంటే ఎక్కువే ముట్టినట్లే కదా.


మరో విషయం!

నీవు నా వెంట అహర్నిశలూ, నాకారులో తిరగటం, నాయింటిలోనే వుండిపోవటం నిన్ను, నేను నా భాగస్థుడని చెప్పటం చూసి కొందరు, సామాన్యులు ఏమనుకొన్నారు?

నీ పాతమిత్రులు, అదే మీవూరి మునసబుగారి మేనల్లుడు లాంటి వాళ్ళు నీతో-

''ఏరా రత్నమాలను తగులుకొన్నావటగా''అని అంటే-నువ్వు

'అపచారం అలా అనకండి' అని చెంపలు వేసుకోవలసింది పోయి ముసి ముసి నవ్వులు నవ్వి వాళ్ళ మనసులలో ఇదేదో నిజమేలాగుందే అనే భావాన్ని కలిగించావు...అవునా?




నాకివన్నీ తెలిసినా సహించాను. ఎందుకో తెలుసా నిన్ను సంతోషపెడతాను అన్నాను కాబట్టి.

నేను ఢిల్లీ వెళ్ళిపోతున్నాను. నీ సంతోషాన్ని నేనేం భగ్నం చేయను. రత్నమాలను నేనుంచుకొన్నాను అని చెప్పుకొంటూ నీ శేష జీవితం అంతా చెప్పుకొంటూ సంతోషంగా వుండు.

నాకేం అభ్యంతరం లేదు'' అంది రత్నమాల.

మరుక్షణం రత్నమాల ఢిల్లీకి ఎగిరిపోయింది. ★